www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 15, ఏప్రిల్ 2025 పేజీలు: 04



దళితవాడలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

# సహపంక్తి భోజనం

- నిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ
- ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సన్న బియ్యం
- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 14:

నిరుపేదల ఆకలి తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిరుపేదల కడుపు నింపుతోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి పట్టణంలోని దళితవాడలో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త గంధం చిన్ననాగన్న ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్కరు ఇబ్బందులకు గురికాకూడదని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దళితవాడలోని పలువురి కార్యకర్తల ఇండ్లను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతి వేడుకల్లో

# ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఇన్‌ఛార్జి ఝాన్సీరెడ్డి

పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 14:

**సమాజ పరిరక్షణకు తన జీవితాన్నే అంకితం చేసిన** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, ఆయన ఆవిర్భావ దినాన్ని ఘనంగా నిర్వహించి డా. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయనకు గాఢమైన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. సామాజిక సమానత్వం, న్యాయం, విద్యా అభివృద్ధి వంటి అంశాల్లో అంబేద్కర్ ప్రవేశపెట్టిన సిద్ధాంతాలు నేటికీ సమాజానికి ప్రేరణగా నిలుస్తున్నాయి. పాలకుర్తి నియోజకవర్గాన్ని ఆయన కలల భారతదేశంగా తీర్చిదిద్దడం మా లక్ష్యం అని పేర్కొన్నారు. అదే విధంగా, ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మహానేతలను గుర్తు చేసుకోవడం ఒకవైపు, వారి ఆలోచనలను ప్రాజెక్టులుగా మార్చి ప్రజలకు మేలు చేసే విధంగా అమలు చేయడం మరోవైపు అవసరం. డా. అంబేద్కర్ జీవితం ప్రతి నాయకుడికి మార్గదర్శకంగా ఉండాలి అని తెలిపారు.




# పరీక్షా ఫలితాలే జీవితానికి ఫైనల్ కాదు..

మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఏప్రిల్ 14:

తెలుగు రాష్ట్రాల్లో పరీక్షలు ముగిశాయి. ఫలితాలు వస్తున్నాయి. ఆనందం, ఆశ, ఆందోళన, బాధ అన్ని కలగలసిన భావోద్వేగాలు. అయితే... ఫలితాల ఓత్తిడిలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు ప్రతీ ఏటా పెరుగుతున్నాయి, మనసును కలచివేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే ఇంటర్ ఫలితాల తర్వాత పలు దురదృష్టకర సంఘటనలు చోటు చేసుకున్నాయి.

### క్షణికావేశం-శాశ్వత నష్టం!

పరీక్షల్లో ఫెయిల్ కావొచ్చు. తక్కువ మార్కులు రావొచ్చు. వాటికి రాయడానికి మళ్ళీ అవకాశాలు ఉంటాయి కానీ జీవితం మాత్రం ఒక్కటే. ఒక్క ఫలితంతో మన భవిష్యత్తు ముగుస్తుందనే భావన అత్యంత ప్రమాదకరం. ఒక్కసారి ఆలోచించండి-ఫలితం జీవితానికి అంతిమ తీర్పు కాదు. మన ప్రయత్నం, పట్టుదలే నిజమైన ప్రమాణాలు.



### పరీక్షలు మార్గాలు చూపిస్తాయి.. గమ్యాన్ని కాదు

పరీక్షలో వచ్చిన మార్కులు ఓ అంచనా మాత్రమే. ప్రతిభ, సామర్థ్యం, భవిష్యత్తు ఇవన్నీ ఒక్క పరీక్ష ఫలితంతో కొలవలేం. ప్రపంచంలో ఎందరో మహానుభావులు చదువులో ఫెయిల్ అయినప్పటికీ జీవితంలో చరిత్ర సృష్టించారు. ఐన్‌స్టీన్, ఎడిసన్, డా.కలాం లాంటి వారు మనకు స్పష్టమైన ఉదాహరణలు.

### తల్లిదండ్రులు ఆలోచించాల్సింది

పిల్లలు విజయవంతం కావాలనేది ప్రతి తల్లి తండ్రి ఆకాంక్ష. కానీ అదే ఆశ ఒత్తిడిగా మారితే అది పిల్లల మనోస్థితిని దెబ్బతీస్తుంది. “ఎన్ని మార్కులు తెచ్చావ్?” అనకండి “ఏం నేర్చుకున్నావ్?”, “ఎక్కడ మెరుగవ్వాలి?” అని అడగండి. పిల్లలను ఇతరులతో పోల్చకండి. వారి ప్రయత్నాన్ని మెచ్చండి. ప్రేమతో ఆదరించండి.

### యువత గుర్తుంచుకోవాల్సింది..

ఫెయిల్ అయ్యావంటే అది ముగింపు కాదు. అది మరో అవకాశం. మళ్లీ లేచి నిలబడటానికి, కొత్తగా ప్రారంభించడానికి అవకాశం. నీ నమ్మకం, నీ శ్రమే నీ విజయానికి పునాది. మార్కులు కాదు, నీ పట్టుదలే నిన్ను ముందుకు నడిపిస్తుంది.

### సమాజపు ఆలోచన దోరణి మారాలి..

“మార్కులే పరమావధి” అనే సంకుచిత దృక్పథం విద్యార్థులపై తెలియని ఒత్తిడిని పెంచుతోంది. దీనిని మార్చాల్సిన బాధ్యత తల్లిదండ్రులకూ, ఉపాధ్యాయులకూ, ప్రభుత్వానికీ, సమాజానికీ ఉంది. పిల్లల్లో నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, సమస్యల పరిష్కార నైపుణ్యం పెంపొందించడమే అసలైన విద్య. ఆ దిశగా విద్యార్థులకు బోధన చేయడం అవసరం

### విద్య అనేది ర్యాంకులు కోసం కాదు.. వ్యక్తిత్వ వికాసం కోసం ..

విద్యా వ్యవస్థలు మార్కులకే కాకుండా జీవన నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పిల్లలలో ధైర్యం, నిరీక్షణ, నిబద్ధత వంటి విలువలను పెంపొందించాలి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజం అందరూ కలిసి విద్యార్థులకు మానసిక బలాన్ని కలిగించాలి. జీవితంలో అనేక అవకాశాలు ఉంటాయి కానీ జీవితం మాత్రం ఒక్కటే వుంటది పరీక్షలలో ఫెయిల్ అయ్యావనో, మార్కులు తక్కువ వచ్చాయనో, ర్యాంకులు రాలేదని ఎంతో విలువైన జీవితాన్ని మధ్యలోని ముగించి కన్నవారికి, అయినవారికి జీవితాంతము అంతులేని శోకాన్ని మిగిల్చకండి. జీవితం చాలా విలువైనది, ఆత్మవిశ్వాసంతో జీవించి అనుకున్నది సాధించు.

# అంబేద్కర్ ఆశయాల సాధనే ప్రతి ఒక్కరి లక్ష్యం

## -ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

భారతరత్న, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో అధికారికంగా ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే నేడు దిశా, దశ నిర్దేశమవుతుందని పేర్కొన్నారు.ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేస్తూ నేడు తెలంగాణ రాష్ట్ర



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవో జారీ చేశారని తెలిపారు. దళితుల అభ్యున్నతి కోసం ముందు నుంచి కాంగ్రెస్ ప్రభుత్వమే పాటుపడి ఉందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు దీవించాలని కోరారు.



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

( నేటి ఫోకస్ న్యూస్) మెదక్ ప్రతినిధి/ ఏప్రిల్ 14 :

పాపన్నపేట మండలం నాగ్సాన్ పల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పిస్తూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ గారి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. నా బహుజన జాతి బిడ్డలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఐక్యతకు నాందిగా హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచి బడుగు బలహీన వర్గాలకు ఆర్టికల్ పొందుపరిచి ఒక చట్టాన్ని నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఈ దేశంలో పుట్టిన నా ప్రజలు 18 సంవత్సరాలు నిండిన నా జాతి బిడ్డలకు ఓటు హక్కు ఉండాలని ఓటు హక్కు ఉండాలని హక్కును కల్పించిన మహనీయుడు అంబేద్కర్ ప్రపంచ దేశాలలో అంబేద్కర్ జయంతులు జరుపుకుంటున్నారు. ఈ దేశంలో అంబేద్కర్ పుట్టడమే ఒక స్ఫూర్తిదాయకమని ఎమ్మార్పీఎస్ నాయకులు దండోల్ల సామెల్ మాదిగ కొని ఆడారు ఈ కార్యక్రమంలో పార్ష నర్సింలు గుప్తా, ఇంద్రసేనారెడ్డి,నర్సింలు గౌడ్, దుర్గాప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సూర్య సింహ, తొొగిట బాబు, మానయ్య, రాజ్ కుమార్, శివయ్య, ఏసేపు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరంగాపుర్ మండల బీసీ పొలిటికల్ అధ్యక్షునిగా ధర్మేంద్ర సాగర్



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

బీసీ పొలిటికల్ జెఏసి శ్రీరంగపూర్ మండల నూతన అధ్యక్షుడిగా ధర్మేంద్ర సాగర్ ఎన్నికయ్యారు. స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆదేశాల మేరకు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని సాగర కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇంతకు ముందు అధ్యక్షుడిగా పనిచేసిన గౌనికాడి నాగరాజు యాదవ్ ని మండల గౌరవ అధ్యక్షునిగా, అస్కని రమేష్ ని మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన ధర్మేంద్ర సాగర్, అస్కని రమేష్ మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతామన్నారు. త్వరలో మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి రాబోవు పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు. డా. బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నూతన అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, రామన్ గౌడ్, గుంటి రవి సాగర్, కురుమూర్తి, రాజేష్, రవి నాయుడు, ప్రవీణ్ గౌడ్, సుమన్, బీసన్న, రమేష్ గౌడ్ వెంకటేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ 134 జయంతి వేడుకలు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మిరియాల నాగేశ్వరరావు ఎర్రుపాలెం

ఈరోజు ఎర్రుపాలెం మండలంలోని ప్రజలందరూ కూడా బాబాసాహెబ్ భారతరత్న అంబేద్కర్ గారి 134 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజలందరూ మండలంలోని అన్ని గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా నిర్వహించారు ఇందులో పాల్గొన్నవారు కోటా లోకేష్ మేకల రమేష్ కూరపాటి ప్రభాకర్ ఎస్సై గారు కానిస్టేబుల్ ప్రకాష్ గారు తదితర ప్రముఖులు పాల్గొన్నారు ఎస్సై గారు అంబేద్కర్ జెండాను రూపి ర్యాలీని ప్రారంభించారు పాల్గొన్నవారు జనసేన పార్టీ మండల కోఆర్డినేటర్ మిర్యాల నాగేశ్వరరావు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

# పూలమాలకు బదులు.. బంగారం గొలుసులు వేసిన... లద్ద భాను మాదిగ

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నాచారం డివిజన్ అంబేద్కర్ నగర్ కు చెందిన లద్ద భాను మాదిగ. తనకున్న కారులోని అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టుకున్నారు. తన కారులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలకు బదులుగా.. బంగారు గొలుసులు వేసి తన వీరాభిమానాన్ని చాటుకున్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు నాచారం డివిజన్ బిజెపి అధ్యక్షుడు నవీన్ కుమార్, అభియాన్ కన్వీనర్ రాగిరి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, రవి నాయక్, కాటిపల్లి రవీందర్ రెడ్డి, వై సత్యనారాయణ, మల్కా ప్రకాష్, అభిషేక్ గౌడ్ ,రవికాంత్ చంద్రమౌళి, పాదం వెంకటేష్, గోపి, ప్రతాప్ రెడ్డి, గోపాల్ గౌడ్, ఉదయ్ కిరణ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బాలు, నవీన్ రెడ్డి, మంజు వాణి, పార్వతి, నవీన్ గౌడ్, సాయి గౌడ్, ఆనంద్




గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పియస్ ఓసి, ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు

**- సామాజిక న్యాయం అంటే సమాన పంపిణి నే అని సూచించిన మహనీయ అంబేద్కర్ మార్గం లోనే ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నాం**

**- భవిష్యత్ లో సబ్బండ వర్గాల సమస్యల సాధనకై ముందుకు సాగుతాం**



నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 14 యాదాద్రి భువనగిరి జిల్లా

ఆలేరు నియోజకవర్గం లోనే ఆత్మకూర్ (యం) మండల కేంద్రం పీడిత వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూర్ (యం) మండల కేంద్రంలోని భువనగిరి - మోత్కూర్ మెయిన్ రోడ్డు వద్ద అంబేద్కర్ చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మార్పియస్, ఓసీ, ఎస్సీ, ఎస్టీ,బీసి మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు - ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు.ప్రపంచం లోనే అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని భారత దేశానికి అందించారని అన్నారు.ఉన్నతాధికార హోదాలు, ధనార్జన ఆయన కాళ్లకు బంధనాలు వేయలేకపోయాయని చెప్పారు. ఎన్నో ఉన్నత పదవులను సైతం తృణప్రాయంగా త్యజించి తన జీవితాన్ని దళిత జాతుల ఉన్నతికి అంకితం చేసిన మహనీయుడు అని కొనియాడారు. భారతదేశ ప్రథమ న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ రచన సంఘ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించడానికి, చట్టం ముందు అందరూ సమానులేనని చాటడానికి, అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మూల కారణమని పేర్కొన్నారు. తరతరాలుగా మతం పేరుతో బూజు పట్టిన భావాలతో తోటి వారిని ముఖ్యంగా మహిళలను విచక్షణకు, అవమానాలకు, అన్యాయానికి, అత్యాచారాలకు గురి చేస్తున్న వ్యవస్థపై పోరాటంలో భాగంగా ఆయన హిందూ కోడ్ బిల్లును రూపొందించారన్నారు.సామాజిక రుగ్మతలకు, మూఢ విశ్వాసాలకు కట్టుబడిన జాతిని విముక్తం చేసి ఆధునికత దిశగా సంస్కరణలు, శాసన బద్ధం చేయనీయకుండా ఎదురైన వ్యతిరేకతకు నిరసనగా మహిళ హిందుకోడ్ బిల్లు కోసం ఆయన కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలిగారని చెప్పారు. అంబేద్కర్ కోరింది ప్రజాస్వామిక పంథా, ఆశించింది ఆర్థిక సామాజిక రాజకీయ సమానత్వం అన్నారు.

నైతిక విలువలతో కూడిన శాంతియుత ప్రజాజీవనం స్వతంత్ర సమానత్వం ప్రాతిపాదికలుగా భారతీయ సమాజాన్ని పునర్ నిర్మించాలన్నదే ఆశయమని అన్నారు.అంబేద్కర్ జీవితం సమకాలిక సమాజానికి, ముఖ్యంగా యువతరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహనీయుడు అంబేద్కర్ సూచించిన సామాజిక న్యాయం అంటే సమాన పంపిణి అనే సూత్రంతోనే ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో 30 ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసి ఎస్సీలలో ని అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం సమాన అవకాశాలు అందడం కోసం సమాజం లోని అన్ని వర్గాల ప్రజల మద్దతు తో ఎస్సీ వర్గీకరణ చట్టం సాధించామని అన్నారు.మహానీయ అంబేద్కర్ గారి జయంతి రోజే ఎస్సీ వర్గీకరణ జీవో రావడం దళిత వర్గాల్లో వెలుగులు ప్రసాదించే రోజు గా భావిస్తున్నామని అన్నారు.

భవిష్యత్ లో కూడా సమాజం లోని అన్ని వర్గాల ప్రజల సమస్యలపై డా,, బీ ఆర్ అంబేద్కర్ మార్గం లో పోరాడుతామని అన్నారు.

ఈ కార్యక్రమం లో ఎమ్మార్పియస్, ఓసీ ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ సంఘాల నాయకులు ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులుఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల ఇంచార్జ్ మందుల లింగ స్వామి మాదిగ, బోడ స్వామి మాల,గట్టు రాములు మాదిగ, రంగా స్వామి గౌడ్, గట్టు శంకర్ మాదిగ,యం డీ శానూర్,గట్టు శేఖర్ మాదిగ,, రమణ రెడ్డి, మంద చంద్రయ్య మాదిగ,శ్రీనివాస చారి, గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ, మందుల విజయ్ మాదిగ, శిగ మల్లేష్ గౌడ్,భట్టు సైదులు మాదిగ, కందుల మల్లేష్ మాదిగ,

సుంచు స్వామి మాదిగ,ఇంద్రపల్లి కళ్యాణ్ బైండ్ల,సూరరం మహేష్ మాదిగ,జర్నలిస్ట్ లు దబ్బేటి దయానంద్ గౌడ్, ఎలిమినేటి నగేష్,చెరుకు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు దడిపల్లి వెంకన్న,మందుల శ్రీధర్ మాదిగ, జామ కరుణాకర్ మాదిగ, వరికిప్పల కృష్ణ మాదిగ, వనం రవి, కదిరే ఎల్లా స్వామి తదితరులు పాల్గొన్నారు.





# పేదవాడి గొంతుక భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**ఆర్థిక,సామాజిక,రాజకీయ స్వేచ్ఛ హక్కుల కోసం పోరాడి సాధించిన మహోన్నతమైన వ్యక్తి**

**ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్**

మహబూబాబాద్ నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 14

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి ఉదయం కోర్టు సెంటర్లో ఉన్న బి.ఆర్ అంబేద్కర్ విగ్రహనికి ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూలు కులాలు, ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, విశిష్ట అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని రచించి అందించిన గొప్ప వ్యక్తి మానవతావాది పేదవాడి గొంతుక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు, ఆయన రచనల ద్వారాభిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో భారత దేశ చరిత్రలో పెను విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిన అంబేద్కర్ అందరివారు అని అన్నారు,విశిష్ట అతిథి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారు పనిచేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ దామాషా ప్రకారం వారి వారికి రిజర్వేషన్లను కేటాయించడం జరిగిందని అన్నారు తద్వారా ఎవరికి అన్యాయం జరగకుండా ఉంటుందని తెలిపారు, గతంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దేశ రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేశాయని తెలిపారు, బహుజనులు అందరూ సమిష్టిగా ఉండి విద్య ఉపాధి వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన కోరారు, వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం నిధులు స్థలం కేటాయించాలని సూచించారు,అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న భాగ్యశ్రీ, రాజేశ్వరి, స్వాతి, జ్యోతి దంపతులకు 2 లక్షల 50 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందించారు,ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి, గద్దె రామనరసయ్య, మెరుగు రవీందర్ గౌడ్ బృందాలు బహుజన, అంబేద్కర్పై పాటలు పాడారు, బి .ఆర్ అంబేద్కర్ బర్త్ డే కేక్ కట్ చేసారు,ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, ఎస్ డబ్ల్యు ఓ శివ భాస్కర్, డీఎస్పీ తిరుపతిరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, కామా సంజీవరావు, పిల్లి సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పరికి పండ్ల అశోక్, గుగ్గిళ్ళ పిరయ్య, కొండ్ర ఎల్లయ్య, తప్పెట్ల వీరన్న, సామేలు, దుడ్డేల రామ్మూర్తి, ఇనుగుర్తి సుధాకర్, పొన్నాల యుగేందర్, రామకృష్ణ, మంద శశి, బొడ్డు పెల్లి ఉపేందర్, మందుల రఘు, పడిశాల వెంకన్న, చిరంజీవి, పట్ల మధు, సోమారపు వీరస్వామి, ఆంగోతు చందూలాల్, బోడ లక్ష్మణ్ నాయక్, రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, బానోతు హుస్సేన్ నాయక్, నాసర్, భీమా నాయక్, చిత్తాల సోమన్న, విజయలక్ష్మి, మీసాల సురేష్, చిట్టి మల్ల మహేష్, సురేష్, డాక్టర్ వివేక్, సిహెచ్ రాధా, పులి శ్రీను, మందుల మహేందర్, మునిగంటి వెంకన్న, కుర్ర మహేష్, యశోద భాస్కర్, మదన్ గోపాల్ లోయ, జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.